యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018 - 2020

RNI APTEL / 2006 / 17980 Website : christavanaadu.weebly.com

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


| సంపుటి :13 | సంచిక : 8 | 2018 డిసెంబర్ 1-15 | పేజీలు : 8 | వెల : ₹ 5 |
|---|---|---|---|---|
| Vol | No | December | Pages | Rs |

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER

PUBLISHED FROM VISAKHAPATNAM Post Box No. : 2, Adarsh Nagar (Po), Visakha - 530 040

● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu ఎడిటర్ : వై.కనకరాజు

● Christavanaadu App @ Play Store Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513



**అతని (పిలాతు) భార్య–నీవు ఆ 'నీతిమంతుని' జోలికిపోవద్దు... ★**

ప్రపంచ చరిత్రలో ఎందరో మహానుభావులను గురించి చదువుతాం. అందు శూరులు, ధీరులు, ధర్మాత్ములు, మత ప్రభోధకులు, పద్య, గద్య, నిష్ణాతులు, నిష్టాగరిష్టులు, త్యాగశీలురు, సేవాతత్పరతగలవారెందరో ఉన్నారు. ఇది జగమెరిగిన నిజం. వారందరిలో యేసుక్రీస్తుదో ప్రత్యేకతన్నది సత్యదూరంగాదు. ఆయనే చరిత్రకు మూల పురుషుడైనారు.

ఆయన పేరట చరిత్ర క్రీస్తుపూర్వంగాను, క్రీస్తుశకంగాను విభజింపబడింది. దాన్ని బట్టే ప్రపంచం నడుస్తోందన్నది కాదనలేని నిజం. అయితే పరిశుద్ధ గ్రంథంనందు ఆయనను 'నీతిమంతుని'గా చూడగలం. ఇలా ఓ వ్యక్తిని గురించి నీతిమంతుడని ఆ వ్యక్తి చరిత్రను తెలుపుతూ వ్రాయబడిన మరో పుస్తకం లోకంలో ఎక్కడా లేదంటారు క్రైస్తవపండితులు. 2లో



భగవంతున్ని నమ్మనివాళ్లు కోటికొక్కరే! అలాగే భగవంతున్ని సంపూర్ణంగా నమ్మేవాళ్లూ కోటికొక్కరే!
- గరికపాటి నరసింహా రావు



మానవత్వం నీలో కనబడితే - నీలో ఉన్న దైవత్వాన్ని గమనించగలరు.
- ప్రొ.శామ్ కుమార్
విశాఖపట్నం



లాజిక్‌లు ఎవరూ నమ్మరు. అందరికీ మ్యాజిక్‌లే కావాలి అందుకే మనదగ్గర సైంటిస్ట్‌ల కన్నా బాబాలే ఫేమస్!
- అల్లు అర్జున్
'జులాయి' చిత్రంలో

## దేవునికి స్తోత్రము



క్రీ.శ.2014లో ఎన్నికై ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించినప్పటినుంచి తదుపరి ఎన్నికల వరకు పాలనలో ఎటువంటి ఆటంకం లేకుండా సాగాలని అనేకమంది క్రైస్తవుల ప్రార్థనల్లోనున్న కోరికను నాటి 'క్రైస్తవనాడు' పేపర్లలో ప్రచురించాం. అందుకు తగ్గట్లే నాటి నుండి ఇప్పటి ఎలక్షన్ల వరకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసియార్ ఆరోగ్యాన్ని కాచి కాపాడుతూ అధికారమును అనుభవింపజేసిన దేవునికి స్తోత్రము చెబుతున్నారు ఆనాడు ఆ యా ప్రార్థనలు చేసినవారు. అధికారులను గురించి ప్రార్థించమన్న దేవుని మాటే అందుక్కారణం.

## చిలకలూరిపేటలో ఎ.ఎం.జి.వారి స్వర్ణోత్సవ వేడుకలు!



సువార్తికులు ఎస్.జాన్ డేవిడ్ దంపతులు



రెవ.డా.అరుణ్ కుమార్ దంపతులు

ఎ.ఎం.జి.ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ స్థాపించబడి 50ఏండ్లు గడిచిన సందర్భంలో స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరిపే ఏర్పాట్లు సాగుతున్నాయని తెలుస్తోంది. సంస్థ ప్రధాన కార్యాలయమున్న చిలకలూరిపేటలో ఈ వేడుకలు ఈనెల 15వ, తేదీన జరగనున్నాయి. సువార్తికులు ఎస్.జాన్ డేవిడ్(లేటు) ఈ సంస్థను స్థాపింపగా ప్రస్తుతం డైరెక్టరుగానున్న రెవ.డా.అరుణకుమార్ దంపతుల ఆధ్వర్యంలో సంస్థ నిర్విఘ్నంగా నడుస్తోంది. ఉదయం 9గం॥ల నుంచి కార్యక్రమం జరగనుంది.

## విజయనగరం — డిసెంబర్ 18న సిటి క్రిస్మస్ వేడుకలు!

విజయనగంలో స్థానిక ఆనందగజపతి ఆడిటోరియం, ఎం.ఆర్.కాలేజీ స్టేడియం రోడ్ సాయంత్రం 5గం॥ల నుంచి డిసిడబ్ల్యూఎ వారి సిటి క్రిస్మస్ వేడుకలు జరగనున్నాయని ప్రెస్‌మీట్‌లో సంఘమిత్ర డా.ఆర్.ఎస్.జాన్ తెలిపారు. అధ్యక్షులు బిషప్ కె.జె.ఫిలోమోన్ తదితరులు ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు.





## యూనివర్సిటి ఆఫ్ జెరుసలేమ్


(యెరుషలేము విశ్వవిద్యాలయము)

యూనివర్సిటి ఆఫ్ జెరు సలేమ్, భారతదేశంలో మరియు ఇతర దేశములలో థియోలాజికల్ విద్యారంగంలో ప్రఖ్యాతిగాంచిన కేంద్రంగా ఆమోదించబడినది.

### దూర విద్య



డా॥ ప్రొ॥ వి. అల్‌బర్ట్ జయసింగ్
ఎమ్.ఎ., ఎమ్.బి.ఎ., ఎల్.ఎల్.డి. పి.హెచ్.డి. డి.సి.ఎల్., ఎఫ్.ఆర్.సి.ఎస్.
ఫౌండర్



- దూరవిద్య ద్వారా పాఠ్యంశమలు మరియు పరీక్షలు నిర్వహించబడును.
- విశ్వవిద్యలయానికి హజరు కాకుండ ఇంటి వద్దనే కోర్సును పూర్తి చేయవచ్చును.
- దైవ జనులు, దైవ సేవకులు మరియు క్రైస్తవ సహోదరి, సహోదరలు అందరూ ఈ కోర్సులు చేయటానికి అర్హులు.
- ఎటువంటి సంఘ విబేదములు లేకుండా క్రైస్తవులందరూ అర్హులు.
- ప్రత్యేకంగా తెలుగు భాషలో కోర్సులు అందుబాటులో కలవు.
- కోర్సులకు అనుగుణమైన పాఠ్యంశములు అందించబడును
- కోర్సులలో ప్రవేశం కొరకై సంవత్సరంలో ఎప్పుడైన సంప్రదించవచ్చును.

ICM యాక్ట్, 1872 ప్రకారం యూనివర్సిటీ ఆఫ్ జెరూసలేమ్‌లో ఒక భాగమైన జెరూసలేమ్ సినోడ్ సంస్థ ద్వారా పరిశుద్ధ వివాహం జరిగించే అర్హత కల్గిన ఆథరైజేషన్ లైసెన్స్ పొందుకొనుటకు దరఖాస్తు చేసుకోగలరు.

● **అందించబడు కోర్సులు :**
సి.టిహెచ్., డి.టిహెచ్., (C.Th., D.Th.,)

● **మాస్టర్స్ :**
ఎమ్.టిహెచ్., ఎమ్.డివినిటి., ఎమ్.మిన్., (M.Th., M.Div., M.Min.,)
ఎమ్.బి.ఎ. (క్రిస్టియన్ బిజినెస్ ఎడ్మినిస్ట్రేషన్) (MBA (Christian Business Adiministration)
ఎమ్.ఎ. (క్రిస్టియన్ కౌన్సలింగ్) (M.A.(Christian Counseling)
పి.జి.డిప్లొమ ఇన్ క్రిస్టియన్ కౌన్సలింగ్. (PG Diploma in Christian Counseling).

● **బ్యాచలర్స్ :**
బి.టిహెచ్., బి.డి., డి.మిన్., (B.Th., B.D., B.Min.)
బి.బి.ఎ. (క్రిస్టియన్ బిజినెస్ ఎడ్మినిస్ట్రేషన్) (BBA (Christian Business Adiministration)

● **డాక్టరల్ ప్రొగ్రామ్స్:**
డి.మిన్., డి.డి., డి.టి.హెచ్., ఎస్.టి.డి., (D.Min., D.D., D.Th., S.T.D.,)
పి.హెచ్.డి. ఇన్ బిబ్లికల్ స్టడీస్ (Ph.D. in Biblical Studies)
పి.హెచ్.డి. ఇన్ క్రిస్టియన్ కౌన్సిలింగ్ (Ph.D. in Christian Counseling)
పి.హెచ్.డి. ఇన్ క్రిస్టియన్ లీడర్‌షిప్ (Ph.D. in Christian Leadership)
పి.హెచ్.డి. ఇన్ చర్చ్ మేనేజ్‌మెంట్ (Ph.D. in Church Management)


అప్లికేషన్ ఫారం మరియు బ్రోచర్ పొందుటకు పోస్ట్ / మెయిల్ / ఎస్.ఎమ్.ఎస్ ద్వారా మీ పూర్తి అడ్రస్సు వివరముగా తెలిపి, మీరు ఏ బాషలో కోర్సుని చేయదలచినారో ఆ బాషను ఎంచుకొని మాకు పంపగలరు. (ఇంగ్లీషు/తమిళ్/హిందీ/మలయాళం/తెలుగు)

యూనివర్సిటి ఆఫ్ జెరుసలేమ్
పోస్ట్ బాక్స్ నెం.26,
నెం.2, వాణిలైయరాసు స్ట్రీట్,
(ఫిలిప్స్ హాస్పిటల్ వెనుక)
తాంబరం వెస్ట్, చెన్నై,
తమిళనాడు - 600 045

ఫోన్ : +91-44-4218 5566
మొబైల్ : +91 90 94 94 94 91
ఇ-మెయిల్: info@ujglobal.org
వెబ్‌సైట్ : www.ujglobal.org

www.facebook.com/ujglobal — whatsapp 0 9094949491
www.youtube.com/ujglobal — Viber 0 9094949491




**(మొదటిపేజీ తరువాయి)** యేసుక్రీస్తు 'నీతిమంతుడు'. ఇది పరిశుద్ధ గ్రంథ సాక్ష్యం. అందుకు సంబంధించిన కొంత వివరణే మీరిప్పుడు చదువబోయే 'నీతిమంతుడు'.

ఒకరిని గురించి ఇంకొకరు చెప్పేదే సాక్ష్యం. అలాగే ఒకరిని గురించి మరొకరైనా, సంస్థలైనా, నాయకులైనా, పాలకులైనా ఇచ్చే కితాబు ఎన్నదగినదైయుంటుంది. ఇక బిరుదుల గురించి చెప్పనక్కరేలేదు. లోకంలో ఎన్నో రకాలుగా ఉన్నతంగా జీవించే వారిని గురించి ఎంతో గౌరవించి మాట్లాడుట మనకు తెల్సిందే. ఎంత గౌరవించినా ఎదుటి వ్యక్తిని గురించి 'నీతిమంతుడు' అని చెప్పేందుకు సాహసించుట బహుకష్టతరం. చరిత్ర కలబోసిన గ్రంథం పరిశుద్ధ గ్రంథంలో మాత్రం 'నీతిమంతుడు' అని ప్రభువైన యేసుక్రీస్తుని గురించి వ్రాయబడింది. అదే పరిశుద్ధ గ్రంథం చాలామందిని నీతిమంతులంటుంది. వారికి యేసుకి మధ్య ఉన్న తేడా ప్రత్యేకమైంది.

దేవుడు చాలా మందిని వారి వారి క్రియలను బట్టి నీతిమంతులుగా పరిశుద్ధ గ్రంథం ద్వారా సాక్ష్యమిచ్చారు. అందు నోవాహు నుంచి అబ్రహాము తదితరులెందరో పాత నిబంధనలో కన్పడతారు. మరియ భర్త, యేసు తండ్రియైన యోసేపు మొదలుకొని క్రీస్తుని నమ్మిన వారందరిని గురించి నీతిమంతులని దేవుడు ఇచ్చిన సాక్ష్యాన్ని ఆయా గ్రంథ రచయితలు నూతన నిబంధనలో వ్రాసారు. పాత, క్రొత్త నిబంధనల్లో కన్పడే నీతిమంతులు దేవుని వలన బహిరంగ పర్చబడ్డారు. ఇది క్రైస్తవులకు ఆశ్చర్యానందాలను కల్గించే విషయం. అందుకు పరిశు ద్ధ గ్రంథంలో వ్రాయబడిన వాటిపై వారికి పట్టుండాలి.

ఓ వ్యక్తిని గురించి మరోవ్యక్తి 'నీతిమంతుడు' అని 'పూర్ణ మనస్సుతో' సాక్ష్యమివ్వలేడన్నది ఎంతైనా నమ్మదగిందే. ఈ విషయం ముందే చెప్పుకున్నాం. యేసుక్రీస్తు మాత్రం అందుకు భిన్నం. అదెట్లు అన్పిస్తుందా?! యేసుక్రీస్తు సర్వమానవాళి పాపక్షమాపణ కొరకు రక్తం చిందించే సమయం ఆసన్నమైనప్పుడు జరిగిన ఓ సంభవమే అందుకు సాక్ష్యం. ఆయన 'నీతిమంతుడు' అని సాక్షమిచ్చి పలికినది సామాన్యురాలు కాదన్నది గమనార్హం. యేసుని శిక్షించే లేక విడిచిపెట్టే అధికారం కల్గిన వ్యక్తికి భార్య. ఓ ఘనురాలు యేసుని 'నీతిమంతుడు' అని సాక్ష్యమిచ్చినట్లు చరిత్రలో ఎవరిని గురించి ఎవరూ సాక్ష్యమివ్వలేదన్నది అనేకమంది క్రైస్తవపండితుల అభిప్రాయం. మన స్నేహితులైనా, తుదకు కుటుంబీకులైనా మన గురించి పూర్ణ మనస్సుతో నీతిమంతులమని చెప్పగలరా అని ఎవరికి వారే ప్రశ్నించుకుంటే చాలు! జవాబు దొరికేస్తుంది. ఓ ఘనురాలైన స్త్రీ యేసుని గురించి చెప్పిన దేవుని మాటతో ఈ వివరణ మొదలైంది.'నీతిమంతుడు' అని యేసుని గురించి ఆసాంతం వ్రాయబడిందేమీరిప్పటి వరకు చదివారు.

'నీతిమంతుడు' యేసుక్రీస్తు అని బైబిలు బయల్పరచిన విధానం అపూర్వం. ఆ 'నీతిమంతుడు' చిందించిన రక్తమే మాబోటి కోట్లాదిమందిని 'నీతిమంతులు'గా మార్చిందన్న పరిశుద్ధ గ్రంథ సాక్ష్యమే. ఈ వచనం...

**ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా, నిర్హేతుకముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు.** ★

యేసుక్రీస్తుని నమ్మిన వారియెడల దేవుడు ఏర్పరచిన ఆ ప్రణాళిక ఆయన ఉచిత కృప సుమా! మేం కోరలేదు. మా పుట్టుకకు వేల సంవత్సరాల క్రితమే జరిగిన సంభవమది. అట్టి ఉచిత కృపకు అందరూ అర్హులే! కేవలం యేసుక్రీస్తుని నమ్మితేచాలు, ఆ కృప లభ్యం! నమ్మాలంటే ఆచార వ్యవహారాలతో కాదుగాని, పరిశుద్ధ గ్రంథం చెప్పినదాన్ని చదివి, గ్రహించి ఆచరించాలి. అందు మూఢభక్తి కి, మతమార్పిడికి తావేలేదు.

యేసుని నమ్మాలంటే కేవలం మనస్సు మారుటే. మతం మారుట కాదన్నది పరిశుద్ధ గ్రంథంను, అందున్న దేవుని సంకల్పాన్ని ఎరిగిన వారిమాట. మతం మనిషికి సంబంధించినది. హృదయం దేవునిది. అది మంచితోనిండాలి. ఆ మంచి దేవుని మాటలే గావాలి. ఆ మాటలు పరిశుద్ధ గ్రంథంలో సంపూర్ణం. అందుకు సాక్ష్యంగా యేసుక్రీస్తు దేవుడొక్కడే 'మంచివాడు' అన్నారు. దాన్ని కాదనగల ఆస్తికులుంటారా?! ఉండరుగాక ఉండరు. అందువల్ల మంచివాని మాటలు ఆయనకు చెందిన మన హృదయాల్లోనిండాలి. హృదయం నిండినదానిబట్టి నోరు మాట్లాడుతుందని యేసు లోకానికి చెప్పారందుకే. మన హృదయాలు ఆయా మాటలతో నిండుతుండాలి.. భావితరాలకు అవి దిశా నిర్దేశాలుగావాలి. అట్టి ఘనమైన వాక్యాలున్న పరిశుద్ధ గ్రంథం ద్వారా బ్రతుకుల్ని దిన దినం ప్రభావితం చేస్తూ మంచి పౌరులుగా తన'లోకాన' జీవింపజేస్తున్న 'దేవునికి స్తోత్రము' అని క్రైస్తవులు స్తుతిస్తూనే ఉన్నారు.. ఉంటారు. లోకాన అలా జీవింపజేస్తూ, మరణాంతరం 'పరలోకాన' చేర్చే దేవున్నే మేం కలిగున్నామన్న నిరీక్షణతో జీవించే క్రైస్తవజీవితాలు లోకస్తులను ఆలోచింపజేయగలగాలి. అలా జీవిస్తేనే 'దేవుని పని' మన శరీరాల్లో మనం నెరవేర్చినట్లు. ఇది పరిశుద్ధ గ్రంథంలో దేవుని మనసెరిగిన వారి మాట. క్రైస్తవులందరికి ఇది శిరోధార్యమవాలి. అప్పుడే యేసుక్రీస్తు 'నీతిమంతుడు' అన్పించుకున్నట్లే మనం కూడా నీతిమంతులమని 'నరలోకాన' అన్పించుకోగలం.

యేసుని బట్టి నీతిమంతులమని 'పరలోక' సాక్ష్యం మనకుండనే ఉంది. 'పరలోక' 'నరలోక' సాక్ష్యాలు రెండూగల క్రైస్తవ జీవితాలెంతో ధన్యకరములు. అట్టి జీవితాలు మనకు, మన మాటలు విన్న అందరికీ 'కడవరకు' ఉండేలా ప్రార్థిద్దాం.. సువార్త ప్రకటిద్దాం. నీతిమంతుడైన 'దేవునికి స్తోత్రము'.

పరిశుద్ధ గ్రంథంలోగల ఇటువంటి అనేక నిగూఢాంశములను పాఠములుగా నేర్చుకునే అవకాశం కోసం 'క్రైస్తవనాడు'ను ఉత్తరాల ద్వారా సంప్రదించండి. దేవున్ని 'ఎరుగుటయే' నిత్యజీవం జాగ్రత్త సుమా! అపుడే సకలాశీర్వాదాలకు మన శరీరం నిలయమౌతుంది. అందుక్కారణం.. వాక్యరూపాన ఉన్న దేవుడే మనలో నిండుతుంటారు కాబట్టి. ఇది పరిశుద్ధ గ్రంథమిచ్చే భరోసా. పొందేందుకు క్రైస్తవులందరూ పరిశుద్ధ గ్రంథం చదివి గ్రహించి ఆచరణలో చూపాలి. – బ్రదర్ వై.కనకరాజు

# ఉపవాస ప్రార్థనలు కాదు ఉపకారగుణం ఉండాలి


రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

రోజు కూలీచేసుకొని బతికే ఒక నిరుపేద వ్యక్తి రోడ్డు ప్రమాదంలో కాలు విరగ్గొట్టుకొని మంచం పట్టడంతో అతని కుటుంబం పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అతడు సభ్యుడుగా ఉన్న చర్చివాళ్ళు ఎంతో బాధపడి అతనికోసం ఒక రోజున ప్రత్యేక ప్రార్థనలు ఏర్పాటు చేసారు. చర్చిలో సభ్యులంతా అతని కోసం ప్రార్థనలు జోరుగా చేస్తున్న సమయంలో ఎవరో వచ్చి అతని ఇంటి తలుపు తట్టారు. తలుపు తీస్తే ఎదురుగా ఒక యువకుడు, అతని వెనకాలే రోడ్డుమీద ఒక ట్రక్కునిలబడి ఉంది. కొన్ని నెలలకు సరిపడా ఆహార దినుసులు, దుస్తులు, మందులు తదితర అత్యవసర వస్తువులు ఆ ట్రక్కునిండా ఉన్నాయి. 'చర్చిలో మీ కోసం జరుగుతున్న ప్రార్థనలకు మా నాన్నగారు వెళ్ళలేకపోయారు. అందువల్ల 'ఒక ట్రక్కునిండా తన ప్రార్థనలు, ఆయన మీకు పంపించారు'. అని యువకుడు తెలిపాడు.

ఆకలితో అలమటించే వారికి తోటి విశ్వాసుల ఉపవాస ప్రార్థనలు కాదు, పట్టెడన్నం, చేయూత కావాలి. మనకు ఆకలేస్తే ప్రార్థనతో కాదు అన్నంతోనే ఆకలి తీర్చుకుంటాంకదా! అదే పొరుగువారి ఆకలిని, అవసరాలను మాత్రం కేవలం మన ప్రార్థనలతో తీర్చి 'నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించు' అన్న యేసు ప్రభువు వారి సార్వజనిక ప్రేమ సూత్రాన్ని నామమాత్రంగా ఆచరిస్తున్నాం. ఇటీవల ఒక అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి నాలుగవ వ్యక్తి అర్ధాకలితో, ఐదవ వ్యక్తి పూర్తి ఆకలితో అలమటిస్తున్నాడు. ఇది సభ్యసమాజానికి తలవంపులు తెస్తున్న తీవ్రపరిణామం. మానవీయ కోణం, విలువలు లోపించిన ఆధునిక అభివృద్ధి పోకడల పర్యవసానం ఇది. దీనికి విరుగుడు విశ్వాసుల వద్దనే ఉంది.

ఆకలి, పేదరికం, నిరుద్యోగం, లంచగొండితనం, దౌర్జన్యం, దోపిడి ఇవి ఆది నుండీ ఉన్న సమస్యలే. అందువల్లనే యేసు ప్రభువు బోధలు సమకాలీన అవసరాలు, పరిస్థితుల పరిధికి అవతల ఎప్పుడూ లేవు సరికదా, వాటిలోనుండే అవి ఉద్భవించాయి. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టినవారు, దప్పిక గొన్నవారికి నీళ్లిచ్చేవారు, వస్త్రహీనులకు దుస్తులు దానం చేసినవారు, రోగులు, ఖైదీలవంటి బలహీనులను పరామర్శించి, ఆదరించేవారిని ప్రభువు తన రాకడ సమయంలో ఆశీర్వదించి పరలోక రాజ్యానికి ప్రవేశార్హతను అనగ్రహిస్తాడని బైబిలులో స్పష్టంగా రాయబడి ఉంది (మత్తయి 25:35). సమాజాన్ని మెరుగుపర్చడానికి ఉద్దేశించబడిన ప్రభువు బోధలు, లోతైన నీతి సూక్తులను కేవలం ప్రవచనాలకు మాత్రమే పరిమితం చేస్తున్న 'ఆత్మీయ దిగజారుడుతనం' సర్వత్రా ఈనాడు కనిపిస్తోంది. పక్కవాడి ఆక్రందనలను, ఆకలి మంటలను పట్టించుకోని క్రైస్తవాన్ని ప్రభువెప్పుడూ ప్రబోధించలేదు. బోధల కన్నా చేతలు మిన్న అన్న సూక్తిని వీలైన ప్రతిసారీ ఆయన నొక్కి చెప్పారు. ప్రభువు ప్రవచనాలను పేదల సంక్షేమం కోసం ఆచరించి చూపించేందుకు పూర్వం మన మిషనరీలు త్యాగపూరితంగా స్థాపించిన ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఈనాడు మూతపడిపోయాయి. లేదా వెలవెలబోతున్నాయి. ఇది క్రైస్తవానికి, నిజవిశ్వాసులందరికీ ఎంతో అవమానకరం. 'ప్రతీ క్రొత్త సంవత్సరంలో నా వంతుగా కనీసం ఒకరి ఆకలినైనా క్రైస్తవ ప్రేమతో తీరుస్తాను' అని తీర్మానించుకోగల్గితే మీకిది నిజంగా హ్యాపీ న్యూ ఇయర్.

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

**_పాఠకులకో విన్నపం :_ 'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.**

• christavanaadu@gmail.com • christavanadu@gmail.com • facebook: christavanaadu
• Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 • Br Y L Raviraju : 9985656511
• Br Y Dhana Raju : 9866113513


**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.

**TELANGANA :** CHRISTAVANAADU C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

**సత్యవాక్య పోరాటంలో... 13వ సంవత్సరం.**

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# దేవాసక్తి



ప్రతివారు తమ తమ ఆలోచనా విధానాలను బట్టి పలురకాల ఆసక్తి కలిగుంటారు. కొందరికి మాత్రం తమ పరిధులను దాటి మంచి చేయాలన్న ఆసక్తి ఉంటుంది. అది మంచిదే. ఏ ఆసక్తి అయినా లోకోపయోగమైన వాటిపై ఉంటేనే సమాజానికి మేలు కలిగిస్తుంది. మనిషిలోనున్న ఆసక్తే అనేక నూతనావిష్కరణలకు నాందిపలుకుతుంది. ఆ ఆవిష్కరణలే ప్రపంచాన్ని సర్వతోముఖాభివృద్ధిలోకి నడుపుతున్నాయి. ఎందరో మహానుభావులు వారికున్న ఆసక్తితో తమ తరం వారికే గాక భావితరాల వారికి అవసరమయ్యే వాటిని కనిపెట్టారు... కనిపెడుతూనే ఉన్నారు. ఆసక్తి లేనివారు ఈ లోకంలో ఏమీ సాధించలేరు. తుదకు తమ ఉనికిని కూడా కాపాడుకోలేరు. ఎవరి ఆసక్తి అయినా ముందుగా వారి కుటుంబాన్ని పురిగొల్పగలిగితే చాలు. సమాజంలో మార్పు దానంతటదే వస్తుంది. కీడు చేసేందుకు ఆసక్తి కనబర్చు వారి జీవితాలెలా ముగుస్తాయోనన్న దానికి చరిత్రే దర్పణం. అందువల్ల చెడు ఆలోచనే ఉండరాదు. సమాజంలో తలిదండ్రులు ఇది పాటిస్తే చాలు. బిడ్డలు భవిష్యత్ నిర్మాణకులవగలరు. ఆధ్యాత్మికంగా చూస్తే ' దేవాసక్తి' కలిగుండాలని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. అట్టి ఆసక్తి ఉన్నవారి యెడల దేవుడే 'ఆసక్తి' కలిగుంటారని పరిశుద్ధ గ్రంథం భరోసానిస్తుంది. దాన్నిబట్టి క్రైస్తవులంగా మనం సంతోషించాలి. మన యెడల దేవునికే ఆసక్తి ఉంటే మన బ్రతుకులను గూర్చి చెప్పేదేం ఉంటుంది! మనల్ని సమాజం ఓ మాదిరిగా తీసుకుంటుంది. చిన్ననాటనుంచే బిడ్డలకు 'దేవాసక్తి'ని పెంపొందించుటకు తలిదండ్రులు తప్పక కృషిచేయాలి. అలా చేయాలంటే ముందుగా తలిదండ్రులు 'దేవాసక్తి'తో జీవించాలి.


(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
ఎచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

**'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.**

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



# దేవునికి సాటి ఎవరు !

టెక్నాలజీ అభివృద్ధికి ఆధారం ప్రకృతే! ప్రకృతిలో అనేక పదార్థాలను ఉపయోగించుకుంటూ టెక్నాలజీని అభివృద్ధి పరుస్తున్నారు. అలాగే ప్రకృతిలో ఉన్న జీవులను చూచి మరికొన్ని ఆవిష్కరణలు చేసారనీ మనకు తెలుసు. ఉదాహరణకు తూనీగను చూచి హెలీకాప్టర్‌ను, రోకలిబండిని చూచి రైలును ఇలా చెప్పుకుంటూపోతే కోకొల్లలు. ఏవి ఆవిష్కరించినా ముడిసరుకు ప్రకృతినుండే స్వీకరించబడిందన్నది నిజం.

ఆవిష్కరింపబడుచున్నవి ప్రకృతిలో కొన్నింటిని చూచుట లేక ఉపయోగించుట వలన మాత్రమే. అంటే దేన్నైనా ఆవిష్కరించేటప్పుడు అది ప్రకృతిలోగల ఏదో ఓ దానికి నఖలుగానే కన్పడుతుంది. దేవుడు ఈ సర్వసృష్టిని చేయుటకు మాదిరిగా దేన్ని తీసుకొని ఉంటారోనన్నది ఓ ప్రశ్నే. దానికి జవాబు దొరికే ఏకైక చోటు పరిశుద్ధ గ్రంథం అనే ఓ చిన్న పుస్తకం. కాని అందున్న సంగతులు అనంతం. పరిశోధించువారికి అవి ఆశ్చర్యానందాలు కల్గిస్తాయన్నది నిర్వివాదం. అందువల్ల దేవుని గూర్చి తెలుసుకోగోరువారు తప్పనిసరిగా పరిశుద్ధ గ్రంథంను చదివి ధ్యానించాల్సిందే. అందులో ఆయన మనస్సుంది. మనుష్యులకు ఆయన మహిమేంటో తెలియజేసే ఒకే ఒక గ్రంథం పరిశుద్ధ గ్రంథాన్ని కలిగుండుట, తద్వారా దేవున్ని, ఆయన కుమారుని ఎరుగుట మన భాగ్యం.

ఇక వివరణలోకి వెళ్దాం...

**ఆయన మాత్రమే ఆశ్చర్యకార్యములు చేయువాడు ★**

పై వాక్యంలో ఆయన 'మాత్రమే' అని వ్రాయుటకు కారణం ఇంకెవరూ లేరని, ఆశ్చర్యపోయే కార్యాలు దేవుడు తప్ప మరెవరూ చేయలేరని అర్థం.

**ఆకాశములు దేవుని మహిమను 'వివరించుచున్నవి'**
**అంతరిక్షము ఆయన చేతిపనిని 'ప్రచురపరచుచున్నవి' ★**

వివరించుటకైనా, ప్రచురించుటకైనా జీవం ఉండాలి. నిర్జీవ వస్తువులు వివరించలేవు, ప్రచురించుటా జరుగదు. ఆలోచించాలి!

దేవుని జ్ఞానం గూర్చి ఇటువంటి వచనాలు పరిశుద్ధ గ్రంథంలో కోకొల్లలు. మచ్చుకో రెండు చదివారు. దేవుని గూర్చి ఇలా ధ్యానం చేసుకుంటూపోతే అనేక ఆశ్చర్యకర విషయాలు, అబ్బురపరచే వచనాలు పరిశుద్ధ గ్రంథంలో చదువగలం. అలాగే దేవుడు పరిశుద్ధుడని పరిశుద్ధ గ్రంథం లో మాత్రమే చూడగలం.

**దేవుడు (సత్యము) అంటే మూడు అక్షరాలు కాదు. మనం నిత్యజీవం పొంది, సర్వలోకులకు తండ్రియైన దేవుని చెంతకు చేర్చే సుళువైన మార్గం.**

అటువంటి దేవున్ని మనుష్యులతో సమానంగా పాపాల, దోషాల పుట్టగా అనేకులు చిత్రీకరించారు.. ఆ యా పుస్తకాల్లో వివరించారు. అట్టివారినే దేవుళ్లుగా వర్ణించారు..కొలుస్తున్నారు. మనుష్యుల్లా దేవుడే పాపానికి లోబడితే వారిని దేవుడనగలమా? దేవుడే అలా ఉంటే ఇక మనుష్యులు తప్పుచేయరా? చేస్తే తప్పేంటి? అని ప్రశ్నిస్తే అట్టివారి దగ్గర సమాధానం ఉంటుందా? ఆలోచించాలి! పాపాలను బట్టి మనుష్యులకు నరకదండనని అనేకమంది ఆధ్యాత్మిక గ్రంథకర్తలు రకరకాల పుస్తకాల్లో వివరించారు. వారు వివరించినది నిజమైతే ఈ లోకపాపాలకు లొంగిపోయి దేవునిగా పిలువబడుతున్న వారికే ముందుగా నరకదండన వేయాలి కదాయని ఎవరైనా ప్రశ్నిస్తే అవన్నీ దైవలీలల్లో భాగాలని సమర్థించుకోజూచుట వింటున్నాం.. చూస్తున్నాం.

దేవునికి, పాపానికి సంబంధమే లేదని పరిశుద్ధ గ్రంథం ఘంటాపథంగా చెబుతుంది. పాపము సాతాను సంబంధమనీ చెబుతుంది. సర్వోన్నతుడైన దేవున్ని అన్వేషించే శ్రమలేకుండా తన్ను గురించి సుళువుగా తెలుసుకొనేందుకు పరిశుద్ధ గ్రంథాన్ని దేవుడు మనకిచ్చారు. 'అందుకు దేవునికి స్తోత్రము'. బైబిల్ ద్వారా తెలుసుకున్న విషయాలను ఎదుటివారికి తెలియజేస్తూ ముందుకుసాగాలి. దేవుడు (సత్యము) అంటే మూడు అక్షరాలు కాదు. మనం నిత్యజీవం పొంది, సర్వలోకులకు తండ్రియైన దేవుని చెంతకు చేర్చే సుళువైన మార్గం. నేనే ఆ మార్గమన్న యేసుక్రీస్తుని గురించి దైవచిత్తానుసారంగా ఎరుగుటయే వివేకమంటుంది పరిశుద్ధ గ్రంథం. వారికే తండ్రియైన దేవుడు ఆసన్నుడు.

**వివేకము కలిగి దేవుని వెదకువారు కలరేమో అని దేవుడు ఆకాశమునుండి చూచి నరులను పరిశీలించెను. ★**

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.**

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

# సంపూర్ణ విధేయత


బిషప్.ఎం.ఎ.పాల్

**ఆ**త్మీయ జీవితంలో "విధేయత" అనేమాట చాలా ప్రాముఖ్యమైనదైయున్నది. విధేయతయే సమస్త ఆశీర్వాదములకూ మూలము. విధేయత సమస్త ఆశీర్వాదములకూ ఏ విధంగా మూలమో సమస్త కీడులకు అవిధేయత మూలము. ద్వితీ 28:1-13 వచనాలలో దేవుని వాక్యమునకు విధేయత కలిగియుండుట యందుగల ఆశీర్వాదములు తెలియజేయబడినట్లే దేవుని వాక్యమునకు అవిధేయత చూపెట్టువారికి ఎటువంటి శాపములు కలవో అదే అధ్యాయంలో 14 నుండి 68 వచనాలలో తెలియజేయబడింది. ఒకని అవిధేయత వలన మానవులందరూ శాపగ్రస్తులైతే మరియొకని విధేయత వలన మానవులందరి శాపవిమోచనకు మార్గము తెరువబడింది. "కాబట్టి తీర్పు ఒక్క అపరాధము వలన వచ్చినదై మనుష్యులందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, అలాగే ఒక్క పుణ్యకార్యము వలన కృపాదానము మనుష్యులందరికి జీవప్రవదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను (రోమా 5:19)

ఎవరైతే దేవుని వాక్యమునకు సంపూర్ణ విధేయత కలిగి యుంటారో ఆ వ్యక్తి ద్వారా సర్వశక్తిమంతుడైన దేవుని యొక్క ప్రణాళిక సంకల్పములను దేవుడు నెరవేర్చుతాడు.

ఒకని విధేయత ద్వారా అనేకులకు దీవెన ఆశీర్వాదము కలుగుతుందని తెలియజెప్పేందుకు గాను అబ్రాహాము మోరియా పర్వతము మీద పరీక్షించబడ్డాడు. "నీకు ఒక్కడైయున్న నీ కుమారుని అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసుకొని మోరియా దేశమునకు వెళ్ళి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒకదానిమీద దహనబలిగా అతని నర్పించుమని చెప్పెను (ఆది.కాం.22-2). ఇది అబ్రాహాము యొక్క విధేయతకు పరీక్ష అబ్రాహాము దేవుని మాటకు విధేయుడై తన ఏకైక కుమారుని బలి అర్పించు చివరిక్షణంలో "అప్పుడాయన - ఆ చిన్నవాని మీద చెయ్యి వేయకుము. నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వెనుదీయలేదు గనుక నీవు దేవునికి భయపడువానివని ఇందువలన నాకు కనబడుచున్నదనెను" (ఆది. 22:12).

ఇశ్రాయేలు ప్రజలు సౌలును తమకు రాజుగా ఉండుటకు ఎన్నుకొనగా ప్రవక్తయైన సమూయేలు ద్వారా దేవుడు ఇశ్రాయేలు దేశముమీద రాజుగా అభిషేకించాడు. "ఒకానొక దినమున సమూయేలు సౌలును పిలిచి యెహోవా ఇశ్రాయేలీయులకు తన జనులమీద నిన్ను రాజుగా అభిషేకించుటకై నన్ను పంపెను. యెహోవా మాట వినుము" (1సమూయేలు 15:1). కనుక అసంపూర్ణమైన విధేయత దేవుని చిత్తాన్ని నెరవేర్చలేదు. దేవుని సంతోష పరచజాలదు.

"అందుకు సమూయేలు - తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహనబలులను, బలులను అర్పించుట వలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుటకంటే ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ళ క్రొవ్వు అర్పించుటకంటే మాటవినుట శ్రేష్టము" (1సమూయేలు 15:22). దేవునికి విధేయత చూపినంత కాలము దేవుడు నీకు అనుగ్రహిచినవి నీతోనే ఉంటాయి. కానీ అవిధేయత చూపుట వలన ఆ అనుగ్రహాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని మరువరాదని సౌలు జీవితం తెలియజేస్తుంది.

దావీదు జీవితం చూచినట్లయితే దావీదు రాజుగా ఉండుటకు మనుష్యుల ద్వారా ఎన్నుకొనబడలేదు. గాని, దేవుడే సమూయేలు ప్రవక్త ద్వారా అభిషేకించి రాజుగా నియమించాడు. దావీదు దేవుని ఆజ్ఞలను నెరవేర్చుట కొరకైన తన ప్రగాఢ వాంఛను ఇలా తెలియపరుస్తాడు. "బలులనైనను, నైవేద్యములనైనను, నీవు కోరుటలేదు. నీవు నాకు చెవులు నిర్మించియున్నావు. దహన బలులనైనను, పాపపరిహారార్థ బలులనైనను నీవు తెమ్మనలేదు. అపుడు - పుస్తకపుచుట్టలోనన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము నేను వచ్చియున్నాను. నా దేవా, నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషము. నీ ధర్మశాస్త్రము నా అంతర్యములో నున్నది" (కీర్తన 40:6-8). ఈ లేఖన భాగం ద్వారా దేవుని యొక్క వాక్యమునకు తాను ఎంత విధేయతను కనపరచుచున్నాడో గమనించగలము.

ఆఖరులకు భయంకరమైన శ్రమలను తాననుభవించినప్పుడు కూడా తన అంతరంగమందు నిలిచియున్న దేవుని మాటలను పెడచెవినిపెట్టక వాటి చొప్పుననే చేసి విధేయత కనుపరిచాడు. అలాంటి విధేయత చూచువారంటే దేవునికి ఇష్టులు కనుకనే నలుబది సుదీర్ఘ సంవత్సరములలో ఇశ్రాయేలు దేశమందు యుద్ధములే లేవు.

ఫిలిప్పీయులకు రాసిన పత్రిక 2వ అధ్యాయం 5వ వచనము నుండి 11వ వచనాలలో అపోస్తలుడైన పౌలు క్రీస్తు పట్ల తన విధేయతను తెలియపరచడమే కాక యేసు నరావతారిగా ఈ లోకములోనికి ఏతెంచి తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు ఎంత విధేయత చూపాడో తెలియజేసాడు. జననము మొదలుకొని మరణ పర్యంతము తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చుట మాత్రమే ప్రభువైన యేసుక్రీస్తు జీవితములో కనుగొనగలము. "కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశించునపుడు చెప్పుచున్నాడు. బలియు అర్పణయు నీవు కోరలేదు గాని నాకొక శరీరమును అమర్చితివి. పూర్ణహోమములును, పాపపరిహారార్థ బలులను నీకిష్టమైనవి కావు. అప్పుడు నేను - గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాన"ని చెప్పుచున్నాడు. ఇవన్నీ ధర్మశాస్త్రము చొప్పున అర్పింపబడు చున్నది. ఆ రెండవ దానిని స్థిరపరచుటకు మొదటిదానిని కొట్టివేయుచున్నాడు. యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్క సారియే అర్పింపబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడి యున్నాము (హెబ్రి 10:5-10). ఆదాము అవిధేయత ద్వారా వచ్చిన శాపమును ఆశీర్వాదములుగా మార్చుటకుగాను తండ్రియైన దేవుని చిత్తానికి సంపూర్ణ విధేయతను చూపించుట యేసుక్రీస్తు యొక్క జీవన విధానంలోనే గమనించగలము. "అందుచేత పరలోకమందున్న వారిలోగాని, భూమిమీద ఉన్న వారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీ 2:9-11).

యేసుక్రీస్తును స్వంతరక్షకునిగా అంగీకరించిన నాటినుండి ఆత్మీయ ప్రయాణం మొదలౌతుంది. ఆ ప్రయాణం అర్థవంతముగా కొనసాగటానికి ఆయన చిత్తమునకు సంపూర్ణంగా అప్పగించుకొనే విధేయత కావాలి. ఆ విధేయత ఆత్మీయ ప్రయానపు ఆఖరి నిమిషం వరకు కొనసాగాలి. ఈ సంపూర్ణ విధేయత మానవ జీవితంలో పరలోకపు ఆశీర్వాదములు కుమ్మరిస్తుంది. ఇటువంటి విధేయతతో కూడిన ఆశీర్వాదములు పొందుకున్న వారిముందు పాతాళలోకపు ద్వారములు నిలువనేరవు. ఇటువంటి ఆశీర్వాదములు నీవు కలిగియుండుట దేవుని చిత్తము. కానీ దీనికొరకు ఆయన చిత్తముకొరకైన విధేయత ఎల్లప్పుడూ నీవు కలిగియుండాలి.

# జ్ఞానుల చరిత్ర


బ్రదర్ పి.ఇమ్మానుయేలు
రిటైర్డ్ ఎస్‌బిఐ మేనేజర్
విశాఖపట్నం

**యే**సుక్రీస్తు జన్మించిన తరువాత ఆ బాలయేసును దర్శించ డానికి గొల్లలు వచ్చారు. యేసు జన్మించినది యెరూష లేములోని బెత్లెహేము లోగల పశువుల పాకయని మీకు తెలియును కదా! గొల్లలు గొఱ్ఱెపిల్లలను కానుకగా తెచ్చి ఆరాధించారు. జ్ఞానులు తూర్పు దేశము నుండి వచ్చారు. వారు బంగారము సాంబ్రాణి, బోళమును కానుకలుగా యిచ్చి ఆరాధించారు. వారికెలా తెలిసింది? నీలాకాశములో వారు ఒక తేజోనక్షత్రము చేతనడిపింపబడ్డారు. గబ్రియేలు దూత స్వరమును విని తెలుసుకొన్నారు. యేసును ఆరాధించడాన్కి వచ్చిన జ్ఞానులు ఏయే దేశస్తులో వారెట్లు వచ్చారో మనమిప్పుడు తెలిసికొందాము.

<u>1) ఐగుప్తీయుడైన బెల్తాసరు :</u>

ఐగుప్తీయులు మొదట ఒక్కదేవుని ఆరాధించేవారు కాని తరువాత చాలామంది దేవుళ్ళను ఏర్పరచుకొని విగ్రహారాధికులైనారు. యోసేపు కాలములో ఐగుప్తుకు వచ్చిన ఇశ్రాయేలీయులు వారికి బానిసలైనారు. వారు బోధలు శ్రమలు అనుభవించారు కాని, యెహోవా దేవుడు వారికి తోడుగానుండి, ఆ దాస్యము నుండి విడుదల కలుగజేసాడు. అప్పుడు ప్రజలు వారి దేవుడే నిజమైన దేవుడని నమ్మారు. అట్టివారిలో బెల్తాసరు ఒకడు. అతడు ఆకాశములోని నక్షత్రాన్ని చూచాడు. యెరూషలేములో రక్షకుడు పుట్టనైయున్నాడనే స్వరము విన్నాడు. ఆ రక్షకుడైన యేసుని చూచి ఆరాధించాలని కుతుహలంగా ఉన్నాడు.

2) భారత దేశస్తుడు - అతని పేరు మెర్కిమోర్:

బ్రాహ్మణుడు బ్రహ్మ దేవుడని నమ్మి పూజించే వాడు. ఆ కాలములోనున్న కుల, మతాలు అతనికి ఇష్టము కాలేదు. ఒకరోజున అతడు దేవదర్శనము పొంది, దేవుడు ప్రేమయైఉన్నాడని తెలుసుకున్నాడు. హిందువులు "బ్రహ్మయే ప్రేమ" అని నమ్మేవారు అందు వలన వారి మెర్కిమోర్ బోధవినక అతన్ని చంపాలని ప్రయత్నించారు. అతడు హిమాలయ పర్వతాలు చేరి, నిజమైన దేవుని తెలిసికోవడాన్కి, ఉపవాసదీక్ష పూని ప్రార్థించాడు. ఇతడు కూడా ఒక రాత్రి నీలాకాశములోని నక్షత్రాన్ని చూచాడు. బెల్తాసరు వలె ఇతడు ఒక స్వరము విన్నాడు. రక్షకుని దర్శించాలని యెరూషలేమునకు బయలుదేరాడు.

3) గ్రీసు దేశీయుడు : గ్రీసులోని ఎథేనియా వాడు

అతని పేరు గాస్పర్. గ్రీసు దేశస్తులు. బహుమంది దేవుళ్ళను పూజించేవారు. చాలా జ్ఞానవంతులు - విద్యావంతులు. ఇతడు - దేవునికి, మానవుని ఆత్మకు ఉన్న సంబంధము తెలుసికోవడాన్కి రాత్రింబగళ్ళు ఒక గుహలో ప్రార్థించాడు. ఒక యూదిని ద్వారా యెరూషలేములో యూదుల రాజుగా జన్మించనైయున్న రక్షకుని గూర్చి తెలుసికొన్నాడు. ఆయన సర్వ ప్రపంచానికి లోక రక్షకుడని తెలియజేసిన యూదుడు వెళ్ళిపోయాడు. గాస్పర్ గుహద్వారాము వద్ద కూర్చొని, నీలాకాశపు వైపు చూచాడు. ప్రకాశవంతమైన నక్షత్రము తన తలకు పైగా ఉండుట గమనించాడు గాస్పర్. "నీవు ధన్యుడవు, ఆత్మనిన్ను నడిపిస్తుంది. నీవు తప్పక రక్షకుని చూస్తావు" అనే స్వరాన్ని విన్నాడు.

బెల్తాసరు, మెల్కియార్, గాస్పర్, ఈ ముగ్గురు ఒకే లక్ష్యముతో ఉన్నారు. అరేబియా ఎడారిలో కలుసుకున్నారు. తమ దర్శనాలను వివరించుకొన్నారు. వారికి నీలాకాశములో కనబడిన ఆ నక్షత్ర మార్గము ననుసరించి, సుదీర్ఘ ప్రయాణం చేసి యెరూషలేము చేరుకున్నారు. ఆనాటి రాజు హేరోదు అంత:పురమునకేగినారు. "రాజులు" జననము వారు వచ్చిన కారణం తెలిపి, యేసు జన్మించిన స్థలమును గూర్చి అడిగారు. రాజుకు తెలియదు యూదుల రాజు అనగానే కలవరపడ్డాడు అజ్ఞానులు నక్షత్రము యొక్క సహాయంతో బెత్లెహేం చేరారు. నక్షత్రము ఒక చిన్న పశువులపాక మీదుగా వచ్చి ఆగిపోయింది. రారాజు జన్మస్థలమంటే ఒక గొప్ప అంత: పురమని రాజప్రాసాదమని ఊహించిన వారికి, ఆశ్చర్య రీతిగా పశువుల తొట్టియే పాన్పుగా ....... బాల యేసును చూచారు. యేసు చుట్టూ గొప్ప వెలుగుండటం గమనించారు. వారి జన్మతరించింది. అత్యానందభరితులైనారు. తమ పెట్టెలు విప్పి తాము తెచ్చిన కానుకలు సమర్పించారు. బంగారము - ఆయన రారాజు అని, సాంబ్రాణి - ఆయన నిరంతర ప్రధాన యాజకత్వానికి, భోళము - ఆయన మరణ పున:రుత్థానములకు గుర్తుగా అర్పించి ఆరాధించారు.

# నీలీ నీలీ గగనాన – వింత తార

నీలీ నీలీ గగనాన – ఆనాడు తార వెలసింది – వెలుగులీనింది
అది ఆయన నక్షత్రము – ఆయనే రక్షకుడేసు దైవసుతుడు
నీవీనాడు ఆయన తారగ విశ్వాసిగ – వెలుగులో నడచుచున్నావా?
చీకటి బ్రతుకులకు – వెలుగు పంచుతున్నావా?
అయితే ఇదే శుభసమయం మేలోకో!
ఆనాడు ఆ తార దారి చూపించింది– విజ్ఞులకు
ఈనాడు నీవు నేనును రక్షణలేని నీ సోదరునికి
రక్షణ బాట నడిపించుచున్నామా?
ఏ దారీ తెన్నూలేని నిర్భాగ్యునకు ఆదుకొనే ఆపన్న హస్తంగా
మారేవా? అయితే ఇదే శుభతరుణం మేలుకో!
ఆనాడు దూతదెల్పె – గొల్లబోయలకు – ఆ శుభవార్త
నీవీనాడు – ఎవరికైననూ తెల్పితివా?
రక్షకుడేసు – అందరికై నిలజన్మించెననుచు నీవీనాడు
రక్షణ సువార్తను తీసుకొని పోవడమే నీ ధర్మం మేలోకో సోదరా



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

# యు.పి.ఎఫ్. ఆధ్యాత్మిక టి.వి. కార్యక్రమాలు

## జీవపు మాటలు



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

### కల్వరి ఛానెల్‌లో

ప్రతి రోజు ఉ॥5:30గం॥లకు మరియు
ఉ॥ 10.00 గం॥లకు

### రక్షణ ఛానెల్‌లో

ప్రతి రోజు ఉ॥6:00 గం॥లకు

### శుభావార్త ఛానెల్‌లో

ప్రతిరోజు సోమ నుండి శుక్రవారము వరకు ఉ॥ 8.00గం॥లకు
ప్రతి శుక్రవారము మ॥2:30 ని॥లకు
ప్రతి శనివారము మ॥ 12.00 గం॥లకు

### గాస్పెల్ ఛానెల్‌లో

ప్రతిరోజు ఉ॥10.30 ని॥లకు మరియు
రా॥ 7.00 గం॥లకు

### ఆరాధన ఛానెల్‌లో

ప్రతిరోజు మ॥2.00గం॥లకు

జాయ్ చెరియన్ గారు దైవ వర్తమానమును అందించెదరు. వీక్షించి, దైవాశీర్వాదము పొందండి. ఈ కార్యక్రమము కొనసాగించుటకు ప్రార్థించండి, సహకరించండి




**డిసెంబర్ 3**

➤ క్రీ.శ.1884లో రాజ్యంగ పరిషత్తు అధ్యక్షుడు, భారత ప్రథమ రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ బీహార్‌లో జన్మించారు.

➤ క్రీ.శ. 1967లో దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్‌లోని జార్జ్‌షూర్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ క్రిస్టియన్ బెర్నార్డ్ చరిత్రలో తొలిసారి ఓ గుండె మార్పిడి శస్త్రచికిత్స చేశారు.

➤ క్రీ.శ. 1991లో ప్రశ్నోత్తరాల సమయం మొట్టమొదటిసారిగా టీవీలో ప్రసారమైంది.

**డిసెంబర్ 4**

➤ క్రీ.శ. 1924లో గేట్ వే ఆఫ్ ఇండియాను అప్పటి వైస్రాయ్ ఎర్ల్ ఆఫ్ రీడింగ్ ప్రారంభించారు.

➤ క్రీ.శ. 1971 నౌకాదళ దినోత్సవం. పాకిస్థాన్‌లోని కరాచీ హార్బర్‌పై 'ఆపరేషన్ ట్రైడెంట్' పేరుతో భారత నౌకాదళం జరిగిన సాహసోపేతమైన పోరాటానికి గుర్తుగా ఏటా డిసెంబర్ 4న 'నౌకాదళ దినోత్సవం' జరుపుకొంటున్నాం.

**డిసెంబర్ 5**

➤ క్రీ.శ. 1958లో రెండో ఎలిజబెత్ రాణి బ్రిటన్‌లో సబ్ స్క్రైబర్ ట్రంక్ డయలింగ్ సర్వీసు (ఎస్‌టిడి) ప్రారంభించారు. బ్రిస్టల్ నుంచి ఎడింబర్గ్‌లోని లార్డ్ ప్రొవోస్ట్‌కు ఫోన్ చేసి హలో చెప్పారు.

➤ క్రీ.శ. 1972లో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జ్ఞాపకార్థం ఒంగోలుజిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారు.

**డిసెంబర్ 6**

➤ క్రీ.శ. 1956లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరణం.

➤ క్రీ.శ. 1897లో మోటరైజ్డ్ ట్యాక్సీక్యాబ్‌లు నడిచిన తొలి నగరంగా లండన్ చరిత్ర పుటలకు ఎక్కింది.

**డిసెంబర్ 7**

➤ క్రీ.శ. 1941లో రెండో ప్రపంచయుద్ధంలో అమెరికాలోని పెరల్‌హార్బర్‌పై జపాన్ దాడి చేసింది.

➤ క్రీ.శ. 1972లో చంద్రుడిపైకి మనిషికి పంపేందుకు నాసా తలపెట్టిన అపోలో మిషన్‌లో ఆఖరి వ్యోమనౌక అపోలో–17 ప్రయోగం. దీని తర్వాత చంద్రుడిపైకి మనిషిని పంపే ప్రయోగాలకు నాసా స్వస్తి పలికింది. భూమికి 45వేల కిలోమీటర్ల ఎత్తులో అపోలో 17 తీసిన భూమి ఫొటోగ్రాఫ్ 'ద బ్లూ మార్బుల్'గా ప్రసిద్ధి చెందింది.

*మరికొన్ని 15 పేజీలో...*





# చల్లబడిన..చచ్చుబడిన సేవలు!

విశాఖలోనే కాదుగాని రాష్ట్రంలో చాలామంది ఈ కోవలో ఉన్నారని బలంగా విన్పిస్తోంది. విదేశీ దొరల డబ్బు ప్రవాహంలా వచ్చినంత వరకు ఆస్తులను కూర్చుకొని, కాస్తో కూస్తో సేవంటూ రకరకాలుగా ఖర్చులు చేసిన మినిస్ట్రీలెన్నో ఇప్పుడు చతికిలబడ్డాయి. సేవల్లో చల్లబడ్డాయి.. చచ్చుబడిపోయాయి. అప్పుడు కూర్చుకొన్న ఆస్తులు ఏమాత్రం తరగనీయకుండా సేవంటూ ఇప్పుడు పబ్బం గడిపేస్తున్నారు. ఇప్పటికీ పట్టు వదలకుండా విదేశీ, స్వదేశీయుల దగ్గర దండుకొనేందుకే ప్రయాసపడుతున్నారని వింటున్నాం. ప్రస్తుతానికి వీరు అప్పట్లో కూర్చుకొనే ఆస్తులమ్మితే చాలు, వీరి జీవితకాలమంతా సేవ చేయొచ్చు అని చెప్పుకున్న కాపర్లూ ఎక్కువగానే ఉన్నారు. మరి కొందరైతే అలా ఆస్తులమ్మి కుమారులకిచ్చి వ్యాపారాలు వెలగబెతున్నవారేగాక వ్యాపారాల్లో దివాళా తీసినవారూ ఉన్నారని తెలుస్తోంది. ఈ కోవలో విశాఖ, కాకినాడల్లోను మినిస్ట్రీ నడిపేవారున్నారని బహిరంగంగానే ఆ మినిస్ట్రీలను గురించి మాట్లాడుతున్నారు. మరో రకం క్రైస్తవనాయకులైతే ప్రక్క ప్రక్కనే దొరల సొమ్ముతో 'ఎకరాల కొలదీ' భూములు కొన్నారనీ చెప్పుకుంటున్నారు. చర్చి పేరున ఆరాధనా స్థలాన్ని ఓచోట కొంత కాలం దేవుడు చెప్పాడని నడిపిన వారూ ఉన్నారు. తర్వాత దాన్ని ఖాళీ చేసి మునుపటి స్థలంలోగల కట్టడాన్నే కొంచెం మార్పు చెందించి వాడుతున్నారని చెబుతున్నారు. దేవుడు చెప్పిన స్థలమంటూ ఒకసారి ఒకచోట, దేవుడు చూపారంటూ మరలా పాత చోటే ఆరాధన జరుపుతున్న వారు విశ్వాసుల్లో కొందర్ని అమాయకుల్ని చేసి బురిడీ కొట్టించి తమ పబ్బం గడుపుకొనే వారు కాదా? అంటూ ప్రశ్నిస్తున్నారు. దేవుని పేరు చెబుతూ ఇట్టి మోసాలకు పాల్పడే వారు క్రైస్తవులు కానేరరంటూ బహిరంగ చర్చలు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో జరుగుతున్నాయి. అవి రానున్న రోజుల్లో క్రైస్తవ్యానికి మరింత బలం చేకూరుస్తాయని పరిశుద్ధ గ్రంథంలో పట్టున్న వారు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.

చల్లబడిన.. చచ్చుబడిన సేవల్లోనున్న మినిస్ట్రీల వివరాలు, ఆయా నాయకుల ఫొటోలతో సహా ప్రచురిస్తూనే ఉన్నాం. పరిశుద్ధ గ్రంథంలో ఏం వ్రాయబడిందో, వారెలాంటి సేవలు వెలగబెట్టారో కూడా వివరిస్తున్నా. ఎందువల్ల వారి సేవలు అలా భ్రష్టుపట్టిపోయాయో, అందుక్కారణమేంటో కూడా అందరికీ తెలియాలి. తద్వారా మిగిలిన వారు సక్రమసేవ చెయ్యాలి. ఇదే అనేకమంది పరిశుద్ధ గ్రంథంలో పట్టున్న వారి ఆశ. మా కోరికా అదే. దేవుడు మా అందరి కోరికను మునుపటివలే వెంటనే తీర్చును గాక!

# ప్రకటన గ్రంథము 17



'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!

తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

16. మనము మేలుకొనియున్నను (ప్రస్తుత జీవితము) నిద్రపోవుచున్నను (చనిపోయిన తరువాత జీవితము). తనతో కూడ జీవించుదుము అను పౌలు చెప్పుచున్నాడు. (1థెస్స 5:10)
17. నీతిమంతుల ఆత్మలు పరలోకము నందు సంపూర్ణ సిద్ధి పొందియున్నవి (హెబ్రీ 12:22-23)
18. మృతులు అనగా ఇది వరకు చనిపోయినవారు అందరు దేవుని చేత తీర్పు పొందు దురని పేతురు చెప్పుచున్నాడు (1పేతురు 4:6) మరియు మృతులు (ఇది వరకు చనిపోయినవారు) అందరు దేవుని దృష్టిలో జీవించుచున్నరని అదే వచనములో పేతురు చెప్పుచున్నాడు.
19. దేవుని చిత్తము జరిగించువాడు నిరంతరము నిలుచును (1యోహాను 2:17)
20. మనము ప్రేమించుచున్నాము కనుక మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడము (1యోహాను 3:14-15).
21. దేవుడు మనకు నిత్య జీవమును దయచేసెను. ఈ జీవము ఆయన కుమారుని యందున్నది (1యోహాను 5:11)
22. దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము కలవాడు (1యోహాను 5:15, 2:24-25)
23. మీ హృదయములు తెప్పరిల్లి నిత్యము బ్రతుకును (కీర్తన 22:26)
24. పట్టపగలగు వరకు వేకువ వెలుగు తేజరిల్లునట్లు నీతిమంతుల మార్గము అంతకంతకు తేజరిల్లును (సామెతలు 4:18)
25. ఆత్మలను బలిపీఠము క్రింద చూచితిని వారు... కేకలు వేసిరి (ప్రకటన 6:9-11)

6:9 నందు తెల్లని వస్త్రము వారిలో ప్రతివానికియ్యబడెను అని చదువుచున్నాము. అనగా బలిపీఠము క్రింద ఉన్న ఆత్మలు తెల్లని వస్త్రములు కలిగియున్నారు. అనగా వారు తమ శరీర పునరుత్థానము పొందుటకు ముందు వారి ఆత్మ మరియు ప్రాణము దేవుని సన్నిధిలో ఉన్నను వారు ఒక రూపము మరియు ఒక ఆకారము కలిగియున్నారు. ఈ ఆంతర్యపురుషుడు (అనగా ఆత్మ మరియు ప్రాణము) వస్త్రము ధరించి యుందురనియు విశ్రమించుననియు, భుజించుననియు, త్రాగుననియు మరియు ఇతర పనులను కూడ జరిగించువనియు బైబిలులో ఆధారములు కలవు (6:11, మత్తయి 17:5, లూకా 16:19-31, హెబ్రీ 12:23)

6:11 నందు లెక్క పూర్తియగువరకు ఇంక కొంచము కాలము విశ్రమింపవలెనని వారితో చెప్పబడెను అని చదువుచున్నాము. అనగా మొదటి 31/2 సంవత్సరములు హతసాక్షులుగా చంపబడువారికి దేవుడు ఇచ్చిన జవాబు మాటలు ఇవి, అనగా మిగతా 31/2 సంవత్సరములు ఇంకా అనేకులు హతసాక్షులుగా చంపబడుతారు ఆ తరువాత హతసాక్షులుగా మొదటి 31/2 సంవత్సరములలో చంపబడినవారు ఆ తరువాత చంపబడినవారు అందరు ఒకేసారి పునరుత్థానము పొందుకుంటారు. మరియు ఆ సమయమున వీరిని చంపిన నర హంతకులకు దేవుడు తీర్పు తీర్చును (7:9-17, 15:2-4, 20:4-6).

ఆరవ ముద్ర విప్పుట 6:12-13 నందు చదువగలము. ఈ ఆరవ ముద్ర విప్పునపుడు దేవుని ఉగ్రత ప్రారంభమగుచున్నది. ఈ దేవుని ఉగ్రత 7 బూరల కాలములలోను 7 ఉగ్రత పాత్రల కాలములలోను కొనసాగును (8:1-9, 21, 11:15, 18, 15:1, 7, 16:1-21, 18:1-24). ఈ దేవుని ఉగ్రత హార్మెగిద్దోను యుద్ధముతో ముగియును (19:11-20, జెకర్యా 14; యెహెజ్కేలు 38:39, యోవేలు 3, యెషయా 63:1-6, యూదా 14)

ఆరవ ముద్ర విప్పినపుడు పద్ద భూకంపము కలిగెను అని 6:12 చదువుచున్నాము. ఇట్టి మాటలు అనగా "పెద్ద" లేక "మహా"అను మొదలగు మాటలు ప్రకటన గ్రంథములో తరుచుగా చదువగలము.

**ఉదాహరణకు:**

1. గొప్ప స్వరము (1:10, 11:12, 16:1, 17, 19:1, 21:3).
2. బహుశ్రమలు (2:22), మహా శ్రమలు (7:14)
3. పెద్ద భూకంపము (6:12, 11:13, 16:18)
4. మహా దినము (6:17, 16:14)
5. మహా అధికారము (18:1)
6. గొప్ప సమూహము (7:9, 19:6)
7. పెద్ద కొండ (8:8, 21:10)
8. పెద్ద నక్షత్రము (8:10)
9. గొప్పవారు (6:15, 11:18, 13:16, 18:23, 19:5, 19:18, 20:12)
10. పెద్ద కొలిమి (9:2)
11. మహానది (9:14, 16:12)
12. మహా పట్టణము (11:8, 14:8, 16:19, 17:18, 18:16-21, 21:10)
13. మిగుల భయము (11:11)
14. గొప్ప శబ్దములు (11:15)
15. గొప్ప వడగండ్లు (11:19, 16:21)
16. గొప్ప సూచన (12:1)
17. మహాఘట సర్పము (12:3, 12:9)
18. గొప్ప పక్షిరాజు (12:14)
19. బహు క్రోధము (12:12)
20. గొప్ప అధికారము (13:2)
21. డంబపు మాటలు (13:5)
22. గొప్ప సూచనలు (13:13)
23. గొప్ప ఉరుము (14:2)
24. ద్రాక్షల పొద్ద తొట్టి (14:19)
25. గొప్ప సూచన (15:1)
26. క్రియలు ఘనమైనవి (15:3)
27. తీవ్రమైన వేడిమి (16:9)
28. దేవుని మహా దినము (16:14)
29. మహా బబులోను (16:19, 17:5, 18:2,18:10)
30. వడగండ్ల దెబ్బ మిక్కిలి గొప్పది (16:21)
31. మహా వేశ్య (17:1,19:2)
32. బహుగా ఆశ్చర్య పడుట (17:6)
33. ఇంత ఐశ్వర్యము (18:17)
34. గొప్ప తిరుగటి రాతివంటి రాయి (18:21)
35. దేవుని గొప్ప విందు (19:18)
36. పెద్ద సంకెళ్ళు (20:1)
37. ధవళమైన మహా సింహాసనము (20:11)
38. గొప్ప ప్రాకారము (21:12)

ఆరవ ముద్రయు విప్పినపుడు పెద్ద భూకంపము కలిగినట్లుగా (6:12 లో చదువుచున్నాము. అనగా దానియేలు ద్వార చెప్పబడిన 70వ వారము (7సంవత్సరములు) యొక్క మొదటి 31/2 సంవత్సరములలో ఈ మొదటి భూకంపము సంభవించును.

ఈ 70వ వారములలో ఇంకా 2వ, 3వ, 4వ భూకంపములు దిగువ వ్రాయబడినట్లుగా సంభవించునని లేఖనములు తెలియచేయుచున్నవి.

**2వ భూకంపము :** ఏడవ ముద్ర విప్పిన తరువాత మరియు మోటి బూర ఊదుటకు ముందు మొదటి 31/2 సంవత్సరములలో (8:5)

**3వభూకంపము :** 7వ బూర ఊదు సమయమందు అనగా ఈ 7 సంవత్సరముల మధ్య కాలమందు సంభవించు భూకంపము(11:19)

**4వభూకంపము :** 7వ ఉగ్రత పాత్ర కుమ్మరించబడునపుడు అనగా 7 సంవత్సరముల అంతమందు (11:13, 16:18, జెకర్యా 14:4-8) యేసుక్రీస్తు తానుభూమిపై దిగి వచ్చు రెండవ రాకడకు ముందు అనేక భూకంపములు సంభవించునని ప్రవచించియున్నాడు (మత్తయి 24:7, మార్కు 13:8, లూకా 21:11) అనేక భూకంపములు బైబిలు చరిత్రలో చెప్పబడియున్నవి (ఆమోసు 1:1, జెకార్యా 14:5, మత్తయి 8:24, 27:51, 28:2, అపో.కా౹౹ 16:25). అన్ని భూకంపముల కంటే గొప్ప భూకంపము యేసు 1000 సంవత్సరముల పరిపాలన అంతములో సంభవించును (హగ్గయి 2:6-7, 21-22, హెబ్రీ 12:25-29, 2పేతురు 3:10-13, ప్రకటన 20:11). ఈ పెద్ద భూకంపము యొక్క ఫలితము క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి ఉండును.ఇట్లు మూడవ సారిగా భూమి క్రొత్తదిగాను పరిపూర్ణమైనదిగాను చేయబడును. అనగా భూమిపై ఉన్న రెండవసారి ఇట్లు ముగించబడును (ప్రకటన 21:22, యెషయా 66:22-24).

6:12 నందు ఆరవ ముద్రను విప్పినపుడు సూర్యుడు కంబలి వలె నలుపాయెను అని చదువుచున్నాము ఈ 70వ వారమున ఇట్లు సూర్యుని చీకటి కమ్ముట మనము లేఖనములలో అయిదు పర్యాయములు గమనించగలము.

1. ఆరవముద్రను విప్పినపుడు (6:12)
2. నాలుగవ బూర ఊదినపుడు (8:12)
3. అయిదవ బూర ఊదినపుడు (8:12)
4. 70వ వారము (7 సంవత్సరముల) చివరిలో అనగా అయిదవ ఉగ్రత పాత్ర కుమ్మరించబడినపుడు (16:10)
5. ముందు రానున్న 7 సంవత్సరముల శ్రమలకాలము ముగించిన తరువాత అనగా యేసుక్రీస్తు రెండవ రాకడ సమయమున (మత్తయి 24:29, యెషయా 13:10, యెహెజ్కేలు 32:7-8, యోవేలు 2:31, 3:15, అపో.కా౹౹ 2:16-21)

6:12 లో చంద్రబింబమంతయు రక్త వర్ణమాయెను అని చదువుచున్నాము.అనగా సూర్యుని చీకటి కమ్మిన అయిదు పర్యాయములు కూడ ఆ ప్రభావము చంద్రినిపై ఉండును.

6:13 నందు ఆరవ ముద్ర విప్పినపుడు ఆకాశ నక్షత్రములు భూమిపై రాలెను అని చదువుచున్నాము. రెండవదిగా శ్రమలకాలము తరువాత యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చునపుడు ఆకాశమునుండి నక్షత్రములు రాలును (మత్తయి 24:29-31). దేవుడు ఆకాశమందు నక్షత్రములను స్థిరముగా ఉండునట్లు సృష్టించాడు. ఈ నక్షత్రములు భూమి కంటే పెద్దవిగా నున్నవి మరియు సూర్యుని చుట్టు గ్రహములు ఉన్నట్లుగా ఈ నక్షత్రములు తమ చుట్టు గ్రహములను కలిగియున్నవి. కనుక నక్షత్రములు రాలును అవి తోక చుక్కలు.

**(18వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)**

LIVING WORD
Theological College
Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

Living Word
Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota,
Chairman, LWT College.



Offers
Bachelor of Theology
2 Years Residential Course

Qualifications
Born Again & Inter Pass

Contact for
Application & Prospectus

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL


## దేవుని వాక్యాన్ని ఉన్నది ఉన్నట్లు చెప్పాలనడమేగాక దాన్ని ఆచరణలో చూపుతున్న...

# డా.సి.రాజ్ కుమార్!



<u>చెన్నై :</u> 'యూనివర్సిటీ ఆఫ్ జెరూషలేమ్'వారు తెలుగులో దూర విద్య ద్వారా బైబిల్ డిగ్రీలు పొందే అవకాశాన్ని గత కొన్ని నెలల ముందే కల్పించారు. అందుక్కారణం – డా.సి.రాజ్‌కుమార్! వీరు దేశవిదేశాల్లో బైబిలు విద్యలో తర్ఫీదు పొందినవారు. అనేక దేశాల్లో వాడబడ్డారు. తాను నేర్చుకున్న విద్యద్వారా బైబిలుకు సంబంధించి లోతైన విషయాలను తెలియజేయాలని స్వదేశంపై మమకారంతో చెన్నై వచ్చారు. చెన్నైలో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ జెరూషలేములో అప్పటివరకు లేని భాషయైన తెలుగులో దూరవిద్యను ప్రారంభించారు. వీరు తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లోగల పాస్టర్స్ ఫెలోషిప్‌ల్లోను, సంఘాల్లోనూ వారి ఆహ్వానంపై వెళ్లి బోధలు చేస్తున్నారు. ఆసక్తిగలవారు వారిని సంప్రదించవచ్చు.




They shall become one flesh
Christian Marriage Bureau
a part of
SAM KUMAR INTERNATIONAL MINISTRIES

CHRISTIAN MARRIAGE BUREAU
SAM KUMAR INTERNATIONAL MINISTRIES

క్రైస్తవ వివాహ
సంబంధాల పరిచయం

మీ ముద్దుల కుమార్తెను అపురూపముగా చూసే వరునికొరకు వెతుకుతున్నారా?
మీ ఇంటి పేరు నిలిపే మీ కుమారునికి అనువైన వధువు కోసం వెతుకుతున్నారా?

అయితే మమ్ములను సంప్రదించండి.

దేవుని పరిచర్యలో భాగముగా వందలాది వివాహము చేసి అనేక కుటుంబాలను కట్టి అనేకమందికి ఆశీర్వాదకారణముగా నిలిచి అలుపెరుగని దైవ పరిచర్య చేయుచున్న బిషప్ శామ్‌కుమార్ గారి పరిచర్యలో దిగ్విజయముగా నడుచుచున్న ఈ మ్యారేజి బ్యూరోను సంప్రదించండి.

మీ కుటుంబానికి అన్ని విధములా సరిపడ్డ వధువు/వరుల కోసం ప్రార్థిస్తాము. ప్రయత్నిస్తాము.

మా ప్రత్యేకతలు :
- ✦ మీ పిల్లల విషయములు, మీ విషయములు గోప్యముగా ఉంచబడును.
- ✦ ప్రార్థనా పూర్వకంగా తక్కువ కాలవ్యవధిలో మంచి సంబంధాలను పరిచయం చేయబడును.
- ✦ మీ పిల్లల జీవితము కొరకు దైవజనులు మరియు ప్రార్థనా గోపురం వారు ప్రార్థించెదరు.
- ✦ విదేశాలలో ఉన్న వారికి కూడా మంచి సంబంధములు పరిచయం చేయుట మా ప్రత్యేకత

పెళ్ళికి సిద్ధమైన మీ కుమారుని/కుమార్తె
వివరములు మరియు 3 ఫోటోలను వెంటనే
మా మ్యారేజ్ బ్యూరో నెంబర్ 95 81 41 31 15 కు
Whatsapp చేయండి.


SAMKUMAR INTERNATIONAL MINISTRIES

www.samkumar.org.in




బ్రదర్ యం.రాము
క్రీస్తు సంఘము - క్రైస్ట్ గాస్పల్ టీం
తుని

# మానవుల పుట్టుక వెనుక పరమార్థం?

ప్రతీ మనిషి పుట్టి పెద్దవాడు అయిన తర్వాత భర్తకోసమని, భార్యకోసమని, తల్లికోసమని, తండ్రికోసమని, తండ్రికోసమని, ప్రజల కోసమని, దేశంకోసమని అనుకుంటూ, తమ తమ జీవితాలను వారికి అర్పించడం మనకు తెలుసు. అసలు మానవుల పుట్టుక ఎవరి కొరకు అనే ప్రశ్న రాకపోవటం చాలా బాధాకరం.

మనిషి అనే వ్యక్తి (మని+షి = MONEY+SEE ) గా మారిపోయి అంటే డబ్బును మాత్రమే చూసుకుని మురిసిపోయే వ్యక్తులుగా మారిపోయారు. జీవితమంతా ధనమును సంపాదించుటకే నేను పుట్టానని ఒకరంటే, మరొకరు దేవుడు ఇచ్చిన 24గంటల్లో పగలు డబ్బుకోసం, రాత్రిపూట కాలం వ్యర్థంకాకూడదని ప్రయాణాలు చేయాలంటారు. అంటే డబ్బు సంపాదించుటకు రాత్రి, పగలు కష్టపడుతున్నారు. వీరు పుట్టింది సంపాదనకా! ఒకవేళ అదే నిజం అయితే తాను సంపాదించిన సంపాదనవారి చావును కూడా శాసించగలగాలి. లేదా బాధలులేని శాంతియుతమైన జీవితంను కలకాలం అందించాలి. కాని, ఈ మనిషి ఏమంటాడంటే 'పైసాయే పరమాత్మ' అని, 'రైలుబండిని నడిపేది పచ్చజెండాలే, బ్రతుకు బండిని నడిపేది పచ్చనోటేలే', ఇలా రకరకాల మాటలతో మనిషి (మని+షి= MONEY+SEE) డబ్బుకోసమే పుట్టినట్టుగా మారిపోయారు. అయ్యో వారికి తెలియదు వారు పుట్టింది తల్లి, తండ్రి, పిల్లలు, భార్య, భర్త, బంధువులు, స్నేహితులు కోసం కాదని. మరి ఎవరి కోసం పుట్టారంటే.. ఎవరి వలన పుట్టారంటే వీరిలో ఏ ఒక్కరి వలన కానప్పుడు మరి వారి కోసం ఎందుకు బ్రతుకుతున్నారంటే వారికి అసలు రహస్యం తెలియక. మీరు అనుకోవచ్చు తల్లిదండ్రుల ద్వారానేగదా మనం పుట్టింది అనుకుంటే శారీరకంగా కనిపించే మన తల్లిదండ్రులు ఎవరికి పుట్టారో అని ఆలోచిస్తే ప్రారంభం నుండి మనిషి ఎలా పుట్టాడో తెలుస్తుంది (బైబిల్ – ఆదికాం.2:7). అంటే మనమందరం దేవుని వలన పుట్టామని అర్థంకావాలి. మరి దేవుని ద్వారా పుడితే మనిషి దేనికోసమో బ్రతికితే దేవుడు సహించగలడా! అంతెందుకండి మన పిల్లలు మనలను కాదని పక్కింటివారిని అమ్మ – నాన్న అని పిలుస్తుంటే ఎలా ఉంటుంది? సంతోషం కలుగుతుందా! బాధ కలుగుతుందా!!

అలాంటప్పుడు దేవుడు నీవు, నేను పుట్టకముందే అడగకముందే ఈ సర్వలోకమును చేసి మనకు పెట్టుబడిగా పెడితే తేరగా అనుభవిస్తూ దేవుని గుండెలమీద తన్నుతున్నాము. ఎంత అన్యాయం. ఇప్పుడైన మనలను స్వీకరించుటకు దేవుడు సిద్దంగా ఉన్నాడు. మనం చేసిన పాపాలను క్షమించి పరలోకమును ఇవ్వడానికి. మనం చేయాల్సిందల్లా ఇప్పటివరకూ చేసిన పాపాల (తప్పులు)ను నోటితో ఒప్పుకొని, క్రీస్తును స్వరక్షకునిగా అంగీకరించి జీవితకాలమంతా దేవుని కొరకు బ్రతికితే ఈ లోకంలో ఉన్నవారు ఇవ్వలేని శాశ్వతమైన జీవితమును ప్రసాదించుటకు సిద్దంగా ఉన్నాడు. దేవుని అంగీకరించి మంచిమార్గంలో జీవిస్తే ఈ లోకంలో మనస్సుకు శాంతి, తర్వాత పరలోకంలో నిత్యజీవం మనకు ఉంటుంది.

నేను పుట్టింది లోకంలో ఉన్నవారికోసమే అనుకుని బ్రతికి, చనిపోయి నరకానికి జారిపోతారో, దేవుని కోసం బ్రతికి నిత్యజీవితమును సంపాదించుకుంటారో నిర్ణయం మీదే...

బైబిల్ ప్రకారం (కీర్తన 127:3, 139:13–16, ఆది 2:7, ఎఫెసీ 2:10, 1:4–6, గలతీ 1:15, యిర్మియా 1:5 ఇంకా మరెన్నో...)

విశాఖపట్నం

# ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ ఉజ్జీవ సభలు



**ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్** విశాఖపట్నంలో స్థాపించబడి 70 సంవత్సరాలు గడిచింది. అలాగే నూతన ఆలయ నిర్మాణంగావించబడి 4 సంవత్సరాలు గడిచాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతియేటా ఉజ్జీవ సభలు, వార్షికోత్సవ వేడుకలు జరుపుట సంఘస్తులకు ఆనవాయితీగా మారింది. ప్రతీయేటా ఈ సభల్ని ఘనంగా జరుపుటలో సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు కృషి ఎన్నదగిందన్న సాక్ష్యాన్ని పొందారు. అందుకు తగ్గట్లే సంఘ పెద్దలు, విశ్వాసులు ఆ యా కార్యక్రమాల్లో పాల్గొంటుంటారు. ఈసారి సభల్లో ప్రసంగించడానికి రెవ.కంచర్ల ప్రభుదాస్(నెల్లూరు)ని ఆహ్వానించారు సంఘస్తులు. కార్యక్రమాల్లో ఓ బాగంగా కేక్ కటింగ్ ఉంటుంది. 70 ఏండ్లు పూర్తిచేసుకున్న ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ సభల్లో సంఘానికి కాపరిగానున్న రెవ.బి.రవిప్రసాద్ దంపతుల్ని సన్మానించారు. ఇంతకు ముందు సంఘ కాపరిగా పనిచేసిన రెవ.శామ్ డేవిడ్ దంపతులూ సన్మానించబడ్డారు. అలాగే సంఘంలో అనేక హోదాల్లో పనిచేసి సంఘాభివృద్ధికి హితోధికంగా సహకరించి 70 ఏండ్లు పైబడిన పెద్దల్ని సన్మానించారు.



రెవ.కంచర్ల ప్రభుదాస్



సెక్రటరీ
రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు



రెవ.కంచర్ల ప్రభుదాస్ దంపతులను సన్మానిస్తున్న సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్‌రాజు, ప్రెసిడెంట్ జి.హెరాల్డ్ విలియమ్స్ మరియు ట్రెజరర్ సి.హెచ్. ఆనందరావు



70 ఏండ్లు పూర్తిచేసుకున్న సంఘ సభ్యులకు సన్మానం



సంఘ కాపరి బి.రవిప్రసాద్ దంపతులకు సన్మానం

ఎన్ని అడ్డంకులెదురైనా..
ఎవరెటువంటి అవాంతరాలు
కల్పింపజూసినా ..
ఆగక సాగే కార్యక్రమాలకు
పెట్టింది పేరుగా నిలుస్తోంది
విశాఖపట్నం
కంచరపాలెంలోగల
ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్!
ఉత్తరాంధ్ర జిల్లాల బాప్టిస్టు
సంఘ నాయకుల్లో,
విశ్వాసుల్లో అనేక చర్చలకు
దారితీసిన వివాదాలకు
నిలయంగా ఉండే ఈ సంఘం
తనదైన శైలిలో కార్యక్రమాలు
జరుపుతూ ముందుకు సాగుట
ఆశ్చర్యకరమన్నది మరో చర్చ!!



రెవ.శామ్ డేవిడ్ దంపతులకు సన్మానం



వార్షికోత్సవ కేక్ కట్ చేస్తున్న సంఘ కార్యవర్గం



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.